నేటి దినపత్రిక
సూర్య
తూర్పు గోదావరి
గురువారం | ఫిబ్రవరి 21, 2019 | పేజీలు 8


జెఎన్టీయుకె విసి ప్రొ రామలింగరాజు


ఎంసెట్ కన్వీనర్, జెఎన్టీయుకె ప్రొ సి.హెచ్. సాయిబాబు

# ఐదవ సారి...

- ఏపీ ఎంసెట్ నిర్వహణ బాధ్యతలు జెఎన్‌టియుకెకు
- నోటిఫికేషన్ విడుదల చేసిన కన్వీనర్ సాయిబాబు
- ఏప్రిల్ 20-24 మధ్య ప్రవేశ పరీక్ష

**మేజర్‌న్యూస్, కాకినాడ :** ఆంధ్రప్రదేశ్ ఎంసెట్ నిర్వహణ బాధ్యతలు రాష్ట్ర ప్రభుత్వం 5వ సారి కాకినాడ జెఎన్‌టియుకెకు అప్పగించింది. 2015 నుంచి ఎంసెట్ బాధ్యతలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జెఎన్‌టియుకె...సమర్థతను ఎప్పటిలాగే గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం అంతే నిబద్ధతతో ఈ ఏడాది కూడా ఎంసెట్‌ను బాధ్యతగా నిర్వహించేందుకు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు జెఎన్‌టియుకెను తిరిగి ఎంపిక చేసారు. ఈ ఏడాది ఏప్రిల్ 20వ తేదీ నుంచి 24 వరకు ఎంసెట్ ప్రవేశ పరీక్షలను నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎంసెట్ కన్వీనర్ సిహెచ్ సాయిబాబు నోటిఫికేషన్ విడుదల చేసారు. 2015సం॥లో

మిగతా 2లో

## ఐదవ సారి...

తొలిసారిగా జెఎన్‌టియుకెను ఎంసెట్ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. రాష్ట్ర విభజన అనంతరం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఎంసెట్ ఇదే. దాంతో సమర్థవంతమైన నిర్వహణకు అద్దం పట్టినట్లు జెఎన్‌టియుకెకు ప్రశంసలు అందాయి. నాటి నుంచి నేటి వరకు జెఎన్‌టియుకె ఎంసెట్ విషయంలో ప్రభుత్వ నమ్మకాన్ని నిలబెడుతూ వస్తోంది. ఆ మరుసటి సం॥2016లో కూడా ఎంసెట్ నిర్వహణను ప్రశ్నా పత్రాల విడుదల ద్వారానే పరీక్షలను నిర్వహించారు. పరీక్షా విధానంలో మార్పులు చోటుచేసుకోవడంతో 2017 నుంచి ఏపి ఎంసెట్‌ను ఆన్ లైన్ పద్ధతిలో నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది కూడా ఆన్‌లైన్ పద్ధతిలోనే జరుగనున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 131 పరీక్షా కేంద్రాలతోను, హైదరాబాదులో 6 పరీక్షా కేంద్రాలతోను మొత్తం 137 పరీక్షా కేంద్రాలలో ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షలను నిర్వహించారు. ఈ ఏడాది కూడా అదేవిధంగా పరీక్షా కేంద్రాలను అభ్యర్థులను బట్టి కేటాయించే అవకాశం ఉంది. అదేవిధంగా అగ్రికల్చరల్ ప్రవేశ పరీక్షలను కూడా ఏప్రిల్ 20 నుంచి 24 వరకు నిర్వహించనున్నారు. మార్చి 27తేదీలోగా అభ్యర్థులు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవలసి ఉంటుంది. ప్రతిరోజు ఉదయం10 నుంచి 1గంట వరకు, 2.30 నుండి 5.30 వరకు ఇంజనీరింగ్ అగ్రికల్చరల్ (డైరీ టెక్నాలజీ) ఫుడ్‌సైన్స్ తదితర కోర్సులతోపాటు ఫార్మశీ రంగంలో కూడా ఈ పరీక్షలను నిర్వహిస్తున్నారు. ఈమేరకు జెఎన్‌టియుకె ఎలక్ట్రికల్ విభాగం ప్రొఫెసర్, ఎంసెట్ కన్వీనర్ సిహెచ్ సాయిబాబు పరీక్షల ఏర్పాట్లను పర్యావేక్షిస్తున్నారు. జెఎన్‌టియుకె రిజిస్ట్రార్ సుబ్బారావు, ఉపకులపతి రామలింగరాజు సూచనలతో ఈ ఏడాది కూడా సమర్ధవంతంగా ఎంసెట్ పరీక్ష నిర్వహణ ఉండేందుకు వేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి.